క్లుప్తంగా...

కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత కారణంగా మంగళవారం పట్టణంలోని పలు కాలనీలలో కరెంట్ సరఫరా ఉండదని ఏఈ శశిధర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ, శివాలయం ప్రాంతం, కేఎల్ఆర్ ఫేజ్-1, 2, 3, శ్రీకాలనీలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

నియామకం



ప్రమాణ స్వీకారం చేస్తున్న వేణుగోపాల్‌ముదిరాజ్ తదితరులు

ఘట్‌కేసర్: వెంకటాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఉదారి వేణుగోపాల్‌ముదిరాజ్ ఆ ఆలయంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశాడు. ఈట భాగ్యలక్ష్మీ నిరుడి శంకర్‌ముదిరాజ్, నిరుడి లింగంముదిరాజ్, కందుల నవీన్‌ముదిరాజ్, గుర్రం కళావతి, కట్ట శేఖర్‌గౌడ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానికులు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ గీతముదిరాజ్, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు అశోక్‌ముదిరాజ్, శ్రీనివాస్‌ముదిరాజ్, సురేశ్, కృష్ణ, ప్రభాకర్, బాల్‌రాజ్‌గౌడ్, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షుడు కుమార్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

రుణమాఫీ హామీ అమలులో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి



ఘట్‌కేసర్: రుణమాఫీ హామీ అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఘనాపూర్ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బద్దం గోపాల్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ రెండోసారి గద్దెనెక్కితే రూ.లక్షలోపు రుణం తీసుకున్న రైతుల రుణమాఫీ చేస్తామని 2019 ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. అన్నదాతలు మరణిస్తే అందజేసే సాయం కన్నా బతికున్నప్పుడే వారికి చేయూతనివ్వాలని కోరారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ.లక్షలోపు రుణం తీసుకున్న అన్నదాతల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

సీసీ పనుల్లో నాణ్యత లోపించవద్దు

చైర్ పర్సన్ పావనీజంగయ్య



సీసీ పనులు పర్యవేక్షిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, కౌన్సిలర్ పద్మారావు

ఘట్‌కేసర్: సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించకూడదని చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 12వ వార్డులో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ పద్మారావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నిరసనలో సంతోష్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్, పెంచిన మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలన్నారు. నిరసన చేపట్టిన వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్, రవి, అనిల్, మనీశ్, శివ, నిఖిల్, రాకేశ్, భూపతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

యువహో.. జయహో..

- గెలుపు, ఓటములను ప్రభావితం చేసేది వీరే..
- 18 నుంచి 39 ఏళ్ల వయస్సు ఉన్న ఓటర్లు 12.90లక్షలు
- మేడ్చల్ జిల్లాలో మొత్తం ఓటర్లు 26.91లక్షలు



సాక్షి,మేడ్చల్‌జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో యువ ఓటర్లు 47.96 శాతం ఉన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే సత్తా వీరి చేతిలోనే ఉంది. దాదాపు సగం ఓటర్లు వీరే ఉండటంతో రానున్న అన్ని ఎన్నికల్లో యువతే నేతల రాత రాయనున్నారు. జిల్లా పరిధిలో మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తంగా 26,91,167 మంది ఓటర్లు ఉండగా, అత్యధికంగా కుత్బుల్లాపూర్‌లో 6,69,253 మంది ఓటర్లు ఉన్నారు. కూకట్‌పల్లిలో తక్కువగా 4,47,523 మంది, ఓటర్లు ఉండగా, మేడ్చల్‌లో 5,95,382 మంది, మల్కాజిగిరిలో 4,68,822 మంది ఉప్పల్ నియోజకవర్గంలో 5,10,167 మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ జిల్లాలో పురుష ఓటర్లు 13,95,033 మంది ఉండగా, మహిళా ఓటర్లు 12,95,773 మంది ఉన్నారు.

వయస్సు వారీగా ఓటర్లు ఇలా..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 18-19 ఏళ్ల వయస్సు ఉన్న ఓటర్లు 41,715 మంది ఉండగా, 20-29 ఏళ్లున్న ఓటర్లు 4,43,403 మంది ఉన్నారు. 30-39 ఏళ్ల ఓటర్లు 8,05,680 మంది, 40-49 ఏళ్లు ఉన్న ఓటర్లు 6,45,334 మంది, 50-59 ఏళ్లు ఓటర్లు 3,89,579 మంది ఉన్నారు. 60-69 ఏళ్లు ఉన్న ఓటర్లు 2,22,554 మంది ఉండగా, 70-79 ఏళ్ల ఓటర్లు 1,10,022 మంది ఉన్నారు. జిల్లాలో 80 ఏళ్లు పైబడిన ఓటర్లు 32,880 మంది ఉన్నారు.

ఓటరు నమోదుపై ప్రచారం..

కొత్త ఓటర్లను నమోదు చేయడంతో జిల్లా అధికార యంత్రాంగం విస్తృతంగా ప్రచారం చేసింది. బస్తీలు, పట్టణాలు, గ్రామాలలో ఓటరు నమోదు ప్రచార కార్యక్రమం చేసింది. ముఖ్యంగా విద్యాసంస్థల్లో ప్రచార హోరును పెంచింది. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవచ్చు. చాలా ప్రాంతాల్లో యువతి, యువకులు పూర్తిస్థాయిలో ఓటుహక్కుపై దృష్టి సారించేలా చేసిన కృషి ఫలించింది. కొన్నిచోట్ల రాజకీయ పార్టీల నేతలు దగ్గరుండి కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో ఈసారి కొత్త ఓటర్లు 1,01,022 మంది పెరిగారు.

నూతన ఓటర్లు 1.01 లక్షలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవడానికి కొత్త ఓటర్లు సిద్ధమవుతున్నారు. ఈసారి 1,01,022 మంది నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 29,705 మంది కొత్త ఓటర్లుండగా, తక్కువగా ఉప్పల్ నియోజకవర్గంలో 11,310 మంది ఉన్నారు. ఎన్నికల సమయం కావడంతో రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కొత్త ఓటర్లపై ఎక్కువగా దృష్టి సారించారు.

పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలి



- నోడల్ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఈ విషయంలో ఎన్నికల అధికారులు బాధ్యతాయుతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎన్నికల కోడ్) వెలువడిన నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమయ్ కుమార్ మాట్లాడుతూ.. సోమవారం నుంచి జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాల్సి ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికలు ముగిసే వరకు అధికారులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం వంటి తదితర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటి నుంచే చేయాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ నీళ్లు ఇచ్చిన ఘనుడు సీఎం కేసీఆర్

మంత్రి మల్లారెడ్డి



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ట్యాంకులను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: ప్రతిఇంటికి తాగునీరు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రూ.24 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ ఇన్‌లెట్, ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య శాశ్వతంగా తొలగుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, స్థానిక కౌన్సిలర్ బాలరాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, వీణ, రాజకుమారి, అంథోనమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ అధ్యక్షులు సత్తిరెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ డీఈ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, గాంధీనగర్ ప్రాంతాల్లో..

పోచారం: ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, గాంధీనగర్ ప్రాంతాల్లో నిర్మించిన మిషన్ భగీరథ నీటి ట్యాంకులతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జలమండలి నిర్మించిన నీటి ట్యాంకులను మంత్రి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాలిటీలో..

శామీర్‌పేట్: తూంకుంట మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకులను సోమవారం మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజేశ్వర్‌రావు, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ హస్తగతమే..



జవహర్‌నగర్‌లో కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న తోటకూర వజ్రేష్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్



మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

- జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు షాక్
- కాంగ్రెస్‌లోకి కార్పొరేటర్ నిహారికగౌడ్

జవహర్‌నగర్: మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో-చైర్మన్ తోటకూర వజ్రేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు కారింగుల శంకర్‌గౌడ్, రావల్‌కోల్ నర్సింహగౌడ్, మాజీ ఎంపీటీసీ బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు చిట్టిబాబు, ఐలయ్య ముదిరాజ్‌ను వారు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతోందన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ధనిక రాష్ట్రంలో ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో మంత్రి మల్లారెడ్డి దోచుకోవడం, దాచుకోవడం అనేవిధంగా పాలన సాగించిందన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో పట్టం కట్టడం ఖాయమని, కాంగ్రెస్ గెలుపుతో అభివృద్ధి పునప్రారంభం అవుతుందన్నారు. వారి వెంట వివిధ కుల సంఘాల నాయకులు దామాల ప్రభాకర్, దయాకర్‌చారి, మూర్తిచారి, రాజశేఖర్‌చారి, రమణ, యువజన నాయకులు ఆరూరి ప్రశాంత్ చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఏ-బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జవహర్‌నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, నాయకులు సాయిపేట శ్రీనివాస్, నర్సింహులు యాదవ్, లత, రంజిత్, ధనమ్మ, బాలరాజుగౌడ్, సదానంద్, కొత్తకొండ వేణు, శ్రీనివాస్, వినయ్, రాజుయాదవ్, అజయ్, మిట్టు, వినోద్, సోమాచారి, సాయికృష్ణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్ని గిమ్మిక్కులు చేసినా గెలిచేది కాంగ్రెస్సే..

కీసర: ఎన్నికల్లో లబ్ధిపొందిన బీఆర్ఎస్ నేతలు ఎన్ని గిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో గెలిచేది, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టే అని, గత రెండు దఫాలుగా అధికారంలో ఉండి అన్ని వర్గాలను నయవంచనకు గురిచేసిన ఘనత బీఆర్ఎస్ నేతలకే దక్కుతుందని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. రాంపల్లిలో ఏర్పాటు చేసిన నాగారం మున్సిపల్ కార్యకర్తల సమావేశానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాంపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ఇక్కడి ప్రజలను మంత్రి మల్లారెడ్డి మోసం చేశారన్నారు. అదేవిధంగా ఒక్కరికి కూడా దళితబంధు ఇవ్వలేదని, గృహలక్ష్మీ పథకం పేరిట ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి మంత్రి మల్లారెడ్డి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాడని, ఈసారి ప్రజలంతా కాంగ్రెస్‌కు పట్టం కడితే 6 గ్యారెంటీ పథకాలను అమలుచేసి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, కౌన్సిలర్ పంబల సరితారమేష్, పంగాహరిబాబు, గోగుల సరిత, గూడురు అశోక్‌గౌడ్, పొట్ట శ్రీశైలం, విగ్నేష్, ఓంప్రకాష్, భూమయ్య, బాల్‌రాజ్‌యాదవ్, కందాడి శివరాంరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని జీ-36లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ చేతులమీదుగా కలెక్టర్ అమయ్కుమార్, అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి దగ్గరుండి ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు ఎన్నికల సమయంలో ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారం తెలుసుకొనేందుకు అందుబాటులో ఉండేలా దీన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సెంటర్‌లో సమాచారం అంతా తెలుసుకొనేందుకు వీలుగా అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మేడ్చల్‌రూరల్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని పూడూర్ గ్రామంలో సోమవారం మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బాబుయాదవ్ ప్రారంభించగా అనంతరం గ్రామస్తులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు గౌరీశంకర్, విజయశ్రీ, మాలిక్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, అరుణ, మమత, శ్రావణి గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం



దమ్మాయిగూడలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీపరిధిలో దమ్మాయిగూడ నాసిన్‌చెరువు నుంచి కోమటిబావి కుంట వరకు స్ట్రామ్‌వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతిప్రణీతాగౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని భావానీనగర్ సమీపంలోని కోమటి బావికుంట వద్ద ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2 రూ.15.72 కోట్ల నిధులతో చేపట్టనున్న స్ట్రామ్‌వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి చొరవతో దమ్మాయిగూడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తయితే జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడే వ్యర్థజాలాలతో పాటు మున్సిపల్ పరిధిలోని డ్రైనేజీ సాఫీగా తరలించేందుకు వీలు ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోగుల సరితావెంకటేష్, స్వప్న హరిగౌడ్, నేతలు వసుపతి శ్రీకాంత్‌గౌడ్, రామారం కార్తిక్‌గౌడ్, ఓర్సు రాములు, కిరణ్ గుప్తా, డిప్యూటీ ఈఈ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని నిరసన



ఘట్‌కేసర్: పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్షురాలు పుష్ప ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. సీఐటీయూ మండల కార్యదర్శి సబిత, యూనియన్ కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షులు ప్రేమలత, కల్యాణి, పద్మ, సహాయ కార్యదర్శి పద్మ, శివరాణి, అనుసూయ, జ్యోతి, నర్సమ్మ, యాదమ్మ, భాగ్య, అనురాధ పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికావొద్దు

అల్వాల్: ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అల్వాల్ సీఐ ఆనంద్ కిషోర్ అన్నారు. ఆదివారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పించేందుకు అల్వాల్ పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు.

స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా రాజేంద్రకుమార్

అల్వాల్: ఆకుల జయశ్రీ అమ్మ(దుర్గమ్మ) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నామని స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా నియమితులైన సీహెచ్.రాజేంద్ర కుమార్ అన్నారు. సోమవారం స్త్రీశక్తి ఫౌండేషన్ చైర్మన్‌గా సినీ, టీవీ ఆర్టిస్ట్ రాజేంద్రకుమార్ నియమితులయ్యారు. ట్రెజరీగా రఘుప్రియను తన పర్సనల్ పీఏగా నియమిస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని నిరసన



రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

మేడ్చల్: మండలంలోని మునీరాబాద్ గ్రామంలో భూవివాదంలో న్యాయవాది భిక్షపతిపై అక్రమ కేసులు బనాయించిన ఎస్ఐ నర్సింహగౌడ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. భిక్షపతి గ్రామంలో ఉన్న తన పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు సర్వే చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేయగా.. గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని అన్నారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయకుండా ఎస్ఐ నర్సింహగౌడ్ న్యాయవాది భిక్షపతిపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్‌రెడ్డి, మేడ్చల్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అడ్వకేట్‌పై కేసు నమోదు

మేడ్చల్‌రూరల్: భూసర్వే చేస్తున్న వ్యక్తులపై కొడవలితో దాడికి పాల్పడిన అడ్వకేట్‌పై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసిన రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ నర్సింహగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మునీరాబాద్ గ్రామంలోని సర్వే నెంబర్ 26, 30, 31, 32లలో సోమా గ్రూప్స్ వారికి 50 ఎకరాల వరకు భూమి ఉండగా వారు శనివారం తమ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులతో సర్వే చేయిస్తున్నారు. సోమా గ్రూప్స్ వారి భూమి పక్కనే మునీరాబాద్ గ్రామానికి చెందిన న్యాయవాది కైరంకొండ భిక్షపతి భూమి ఉండటంతో సర్వే విషయం తెలుసుకున్న సదరు అడ్వకేట్ తన పొలంలో సర్వే చేస్తున్నారంటూ వారిని అడ్డుకున్నారు. సర్వే చేయిస్తున్న వారు తమ స్థలంలో తాము సర్వే చేసుకుంటున్నామని తెలపగా సర్వే చేయవద్దని అడ్వకేట్ భిక్షపతి వారిపై కొడవలితో దాడికి పాల్పడ్డాడు. దాడి సమయంలో ఓ వ్యక్తి అతడి నుంచి తప్పించుకోగా మరో ఇద్దరిపై దాడికి పాల్పడటంతో వారికి గాయాలయ్యాయి. బాధితులు, స్థల యజమానులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆదివారం రాత్రి న్యాయవాది భిక్షపతిని రిమాండ్‌కు తరలించారు.

మొక్కలు నాటడం, సంరక్షణ ఎలా..?

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన తమిళనాడు అటవిశాఖ అధికారులు



తమిళనాడు అటవిశాఖ అధికారులతో డీఆర్‌డీఓ పద్మజారాణి

ఘట్‌కేసర్: కాచవానిసింగారం పంచాయతీని తమిళనాడు అటవిశాఖ అధికారులు డీఆర్‌డీఏ పద్మజారాణి ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బృహత్ ప్రణాళిక, పల్లె ప్రకృతి వనం, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలు నాటడం, సంరక్షణ విధానం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు జంగమ్మ, ఎంపీడీఓ అరుణారెడ్డి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారంలో అభివృద్ధి పనులు ప్రారంభం



నాగారంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తదితరులు

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మున్సిపల్ పరిధిలోని 5, 9వ వార్డుల్లో సుమారు రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు కొముర్రెల్లి అనితాసుధాకర్‌రెడ్డి, అన్నంరాజు లావణ్యశ్రీనివాస్, మోకు రేణుకజగన్‌మోహన్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.